

మంగళవారం ఉష్ణోగ్రత

	గరిష్ఠం	కనిష్ఠం
ఖమ్మం	41	27
భద్రాద్రి	33	18



- ప్రజా సేవ కోసమే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చా
- గెలిపిస్తే జిల్లా సమస్యల పరిష్కారానికి నిధులు తీసుకువస్తా... మోడల్‌గా అభివృద్ధి చేస్తా..
- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మడం లేదు
- కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య ఎంపీగా అనుసంధానకర్త పాత్ర పోషిస్తా
- నా గెలుపు కోసం నాయకులందరూ సమష్టిగా కృషి చేస్తున్నారు
- వామపక్షాల మద్దతు కూడా నాకే ఉంది
- ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి

కంచుకోటలో.. నాదే గెలుపు

మాది మొదటి నుంచీ కాంగ్రెస్ కుటుంబమే.. నేను పక్కా లోకల్

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఖమ్మం, మే 7 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మొదటి నుంచీ కాంగ్రెస్ కుటుంబం.. తండ్రి రామసహాయం సురేందర్‌రెడ్డి వరంగల్ ఎంపీగా నాలుగు సార్లు, డోర్నకల్ ఎమ్మెల్యే నాలుగు సార్లు గెలిచారు. తండ్రి వారసత్వాన్ని నిలబెడుతూ అయా ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పనిచేస్తూ వచ్చారు. హైదరాబాదులో పలు వ్యాపారాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఇప్పుడు అనూహ్యంగా ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ టికెట్ సాధించి ఎన్నికల బరిలో నిలిచారు. ఆయనే రామసహాయం రఘురాంరెడ్డి. ప్రచారం పర్వంలో చురుగ్గా పాల్గొంటున్న అభ్యర్థి రఘురాం రెడ్డితో ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ...

ప్రశ్న: కాంగ్రెస్ నేపథ్యం ఉన్న మీరు ప్రత్యక్ష ఎన్నికలబరిలోకి దిగడం ఇదే మొదటిసారా?

జవాబు: అవును. ఇదే మొదటిసారి. మాది మొదటి నుంచీ కాంగ్రెస్ కుటుంబం. మా నాన్నది పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామం. మా అత్తగారిది కూడా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు. నాన్న సురేందర్‌రెడ్డి డోర్నకల్ ఎమ్మెల్యేగా నాలుగు సార్లు, వరంగల్ ఎంపీగా నాలుగుసార్లు ఘన విజయం సాధించారు. నాన్న గెలుపుకోసం ఆ తర్వాత కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకోసం పార్టీ కోసం పని చేస్తూ వచ్చాను. ఎప్పుడూ టికెట్ ఆశించలేదు. గతంలో రాజ్యసభ టికెట్‌కు నా పేరు ప్రతిపాదన వచ్చింది. పాలేరు టికెట్ విషయంలో కూడా గతంలో ప్రతిపాదనలు వచ్చాయి. కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఖమ్మం నుంచి ఎన్నికల బరిలో నిలవాలని ఆదేశించింది. గెలిస్తే సమస్యల పరిష్కారానికి నిధులు తీసుకురావడంతో పాటు ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గాన్ని మోడల్‌గా అభివృద్ధి చేస్తా.

ప్ర: ఎన్నికల ప్రచారం ఎలా సాగుతోంది... ప్రజలకు సభలు, సమావేశాల్లో ఏం చెబుతున్నారు?

జ: ఎన్నికల ప్రచారం ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగుతూనే ఉంది. రోడ్‌షోలు కార్నర్‌మీటింగ్‌లు, ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నాం. రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ప్రస్తావించడంతో పాటు రాహుల్‌గాంధీ ప్రధాని కావాలంటూ ఖమ్మంలో కాంగ్రెస్ నుంచి నన్ను గెలిపించాలని కోరుతున్నా. ఖమ్మం కాంగ్రెస్ కంచుకోట. భారీ మెజారిటీతోనే గెలుస్తాననే నమ్మకం నాకుంది.

ప్ర: మీ గెలుపు కోసం కాంగ్రెస్‌లో అందరూ సహకరిస్తున్నారా?

జ: ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ కుటంబం అంతా నావెంటే ఉంది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరితో పాటు టికెట్ ఆశించిన ఆశావహులు,ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు సమిష్టిగా నా గెలుపు కోసం కృషి చేస్తున్నారు . దీనికి తోడు సీపీఎం, సీపీఐ, ప్రజాపంథా మాస్‌లైన్, తెలంగాణ జనసమితి పార్టీలు,తెలుగు తమ్ముళ్లు కూడా నా గెలుపు కోసం కృషి చేస్తున్నారు. వామపక్షాలు ఇండియా కూటమిలో భాగస్వామ్యం. గత అసెంబ్లీ ఎన్నికల కంటే ఈసారి ఉభయ

(మిగతా 6వ పేజీలో)



హమ్మయ్య...

ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల వర్షపు జల్లులు



జూలూరుపాడులో రోడ్డుపై వర్షపు నీరు

- ఒక్కసారిగా చల్లబడ్డ వాతావరణం
- మండే ఎండల నుంచి ఉపశమనం
- గాలిదుమారంతో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

7



మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

ఇల్లెందులో బీఆర్ఎస్‌కు షాక్

- మునిసిపల్ వైస్‌చైర్మన్ సహా పలువురు కాంగ్రెస్‌లో చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి
- కేంద్రంలో ఇందిరమ్మ రాజ్యం తథ్యమని ధీమా

7





ఖమ్మంలో మంగళవారం సాయంత్రం రోడ్‌షోలో అభివాదం చేస్తున్న సినీ హీరో వెంకటేశ్. పక్కన మంత్రి పొంగులేటి, అభ్యర్థి రఘురాంరెడ్డి, యుగంధర్ తదితరులు

'విక్టరీ' షో.. అదుర్స్



ఖమ్మం, మే 7 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి, తన వియ్యంకుడు రామసహాయం రఘురాంరెడ్డి విజయం కోరుతూ ఖమ్మం నగరంలో సినీ హీరో దగ్గుపాటి వెంకటేశ్ నిర్వహించిన రోడ్‌షో అదిరింది. అభిమానులు, పార్టీ కార్యకర్తలు రోడ్డుకు ఇరువైపలా ఉండి వెంకటేష్‌ను చూసేందుకు ఎగబడ్డారు. అందరికీ అభివాదం చెబుతూ వెంకటేశ్ తన రోడ్‌షోసాగించారు. 'భద్రాచలంలో శ్రీరాముడు... ఖమ్మంలో రఘురాముడు..' అంటూ లోక్‌సభ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన రఘురాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వెంకటేశ్ పిలుపునిచ్చారు. ఈ నెల 13న జరగబోతున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని, హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌కు విక్టరీ అందించాలని విజ్ఞప్తి చేశారు.

మంగళవారం సాయంత్రం ఖమ్మంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. మయూరిసెంటర్‌లో ప్రచార రథంపై రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాశాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షుడు జావీద్, సీపీఎం, సీపీఐ నాయకులతో కలిసి మయూరి సెంటర్ నుంచి వైరా రోడ్డు మీదుగా జడ్పీ సెంటర్, ఇల్లెందు క్రాస్ రోడ్డు వరకు భారీ ప్రచార ర్యాలీ నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, గిరిజన నృత్యాలతో కాంగ్రెస్, వామపక్షాల జెండాలతో సాయంత్రం 6-10గంటలకు మొదలై 8గంటల వరకు సాగింది. జడ్పీసెంటర్‌లో వెంకటేశ్ ర్యాలీనుద్దేశించి ప్రసంగించారు. 'భద్రాచలంలో శ్రీరాముడున్నాడు.. ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా రఘురాముడు ఎన్నికల బరిలో ఉన్నారు... ప్రతి ఒక్కరు పోలింగ్‌కు హాజరై హస్తం గుర్తుకు ఓటేయాలి...' అని తనదైన శైలిలో విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రఘురాం రెడ్డిని ఎంపీగా లోక్‌సభకు పంపించాలని సూచించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ తన అభిమానులకు ఫ్లయింగ్ కిస్‌లు ఇస్తూ ఆకట్టుకున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రసంగిస్తూ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి రఘురాంరెడ్డి విజయం కోసం కాంగ్రెస్, వామపక్షాల నాయకులు సమిష్టి కృషితో గెలిపించాలని కోరారు. ఇల్లెందు క్రాస్‌రోడ్డు వరకు రాగానే, వర్షం పడటంతో అక్కడ జరగాల్సిన రోడ్‌కార్నర్ సభ రద్దుచేసుకుని కొత్తగూడెం వెళ్లారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లానాయకులు యర్రా శ్రీకాంత్, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

- నగరంలో ఉత్సాహంగా సాగిన హీరో వెంకటేశ్ రోడ్ షో..
- దారి పొడవునా నీరాజనం పలికిన అభిమానగణం
- ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డికి ఘన విజయం చేకూర్చాలని పిలుపు
- 'భద్రాచలంలో శ్రీరాముడు... ఖమ్మంలో రఘురాముడు..' అని డైలాగ్
- పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ రేణుకాచౌదరి, తుమ్మల యుగంధర్

ప్రజలనూ.. మా అమ్మాయిలా చూసుకుంటారు ! 7

కేంద్రంతో కొట్లాడి సింగరేణిని కాపాడాం

- హామీల సంగతేంటని కాంగ్రెస్‌ను నిలదీయండి
- భద్రాచలం-కొవ్వురు రైల్వేలైన్ కోసం కేంద్రానికి 120 లేఖలు రాశా..
- ఖమ్మం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు
- సింగరేణి హెడ్డాఫీస్, రుద్రంపూర్‌లో ప్రచారం



కొత్తగూడెంలో ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీ నామా నాగేశ్వరరావు

కొత్తగూడెం, మే 7 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ సాక్షిగా కేంద్రంతో పోరాడి సింగరేణి సంస్థను, కార్మికుల భవిష్యత్‌ను కాపాడామని బీఆర్ఎస్ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి నామా నాగేశ్వరరావు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన కొత్తగూడెం, రుద్రంపూర్, 5 ఇంక్లైన్ గనితోపాటు సింగరేణి హెడ్డాఫీస్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులను వ్యక్తిగతంగా కలిసి తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ తనను రెండుసార్లు గెలిపించి పార్లమెంట్‌కు పంపితే ఎంతో అభివృద్ధి చేశానన్నారు. కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాలతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఉండి చదువుకుని, ఇక్కడే రూ.3.50 రోజు కూలీకి పని చేసిన అనుభవం ఉందన్నారు. భద్రాచలం-కొవ్వురు రైల్వే లైన్ కోసం కేంద్రానికి 120 లేఖలు రాసినట్లు తెలిపారు. మళ్లీ గెలిపిస్తే కార్యకర్తలను, ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఓటు కోసం వచ్చే కాంగ్రెస్ వారిని హమీలు సంగతేంటని నిలదీయాలని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో గెలిచిన కాంగ్రెస్ మళ్లీ ఇప్పుడు కొత్త భ్రమలు కల్పించి ఓట్లు కొల్లగొట్టాలని చూస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో కాపు సీతామహాలక్ష్మి, వనమా రాఘవ, ఉప్పల వెంకట రమణ, స్థానిక పార్టీ నేతలు, సింగరేణి కార్మిక నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంలో మాట్లాడుతున్న టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం

మా మద్దతు ఎన్డీఏ కూటమికే..

- ఖమ్మంలో బీజేపీ అభ్యర్థి వినోద్‌రావు విజయానికి కృషి
- ఏపీలో రాజకీయ సమీకరణాల ప్రకారమే నిర్ణయం
- టీడీపీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం

ఖమ్మం మామిళ్లగూడెం, మే7: 'ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమితో పనిచేస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోనూ పార్టీ ఆదేశాల మేరకు బీజేపీకి మద్దతుగా తెలుగుదేశం పార్టీ ఈ ఎన్నికల్లో పనిచేస్తుంది' అని తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం స్పష్టం చేశారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవనంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా అన్ని నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించిన తర్వాత విలేకరుల సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతును స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్‌ను గద్దె దింపే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ అవిరళ కృషిచేసిందన్నారు. ఖమ్మం జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా మద్దతును ఇచ్చి కేసీఆర్‌ను ఇంటికి పంపించడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఇదే నేపథ్యంలో పార్టీ కార్యాలయానికి పార్లమెంట్ బరిలో ఉన్న అభ్యర్థులు వచ్చి తెలుగుదేశం పార్టీ మద్దతును కోరారని అయితే ఆంధ్రప్రదేశ్‌లో జగన్ పాలనను అంతమొదించేందుకు జనసేన, బీజేపీతో ఎన్డీఏ కూటమికి జాతీయ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని అన్నారు. ఈ కూటమితో అంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని అన్నారు. అక్కడ పనితీరు నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్రంలోనూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఎన్డీఏ కూటమికి మద్దతుగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో బీజేపీకి సంపూర్ణమద్దతుతో తాండ్ర వినోద్‌రావు విజయానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండబాల కర్ణకర్, మల్లాది హనుమంతరావు, కేతినేని హరీష్, మల్లెంపాటి అప్పారావు, కాపా కృష్ణ మోహన్, కనుకుంట్ల కుమార్, గుత్తా సీతయ్య, చేకూరి చలపతిరావు, ఆరెం వరలక్ష్మి, చుండూరు రాజేశ్వరి, మేడేపల్లి రాణి, కల్యాణపు లక్ష్మీపతి, ఆర్ఎం రామయ్య, సానబోయిన శ్రీనివాస్ గౌడ్, మందపల్లి కోటి, ప్యారిస్ వెంకన్న, నాగార్జున శ్రీనివాస్, పసలం వేంకటేశ్వర్లు, క్రిష్ణ ప్రసాద్, కర్నాటి అశ్వనీకుమార్, దొడ్డా క్రిష్ణారావు, చావా రామారావు, తదితరులు పాల్గొన్నారు.

గెలుపునకు సమష్టి కృషి : భంజ్‌దేవ్ 7

ప్రశాంతంగా టీఎస్ ఈఏపీ సెట్

11వ తేదీ వరకు జరగనున్న పరీక్షలు

ఖమ్మం ఖానాపురం హవేలి, మే 7: ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు గాను నిర్వహించే ఈఏపిసెట్ పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. నగరంలో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్ష నిర్వహించారు. ఉదయం సెషన్‌లో 1,563 మందికి గాను 1,454 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం 1,564 మందికి 1,492 మంది హాజరయ్యారు. సత్తుపల్లిలో ఉదయం సెషన్‌లో 410 మంది విద్యార్థులకు 375 మంది, మధ్యాహ్నం సెషన్‌లో 411 మందికి 372 మంది హాజరయ్యారని అధికారులు తెలిపారు. ఈ పరీక్షలు 11వ తేదీ వరకు జరగనున్నాయి.



పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు

7

- 10లోగా పూర్తిగా ఏర్పాటు చేయాలి
- సిబ్బందికి ఇబ్బందులు తలెత్తవద్దు
- అధికారులతో సమీక్షలో కలెక్టర్ గౌతమ్

14 నుంచి జూన్ 5 వరకు ..

- మార్కెట్‌కు 'వేసవి ' సెలవులు

ఖమ్మం మార్కెట్ , మే 7: నగరంలోని వ్యవసాయ మార్కెట్‌కు ఈనెల 14 నుంచి జూన్ 5 వరకు వేసవి సెలవుదినాలుగా నిర్ణయించినట్లు మార్కెట్ సెక్రెటరీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ప్రస్తుతం ఎండల తీవ్రత పెరగడంతో మిర్చి యార్డులలో పనులు చేయడం కార్మికులకు కష్టతరంగా మారింది. ఈ నేపథ్యంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, కార్మిక సంఘాల విజ్ఞప్తి మేరకు ప్రతి సంవత్సరం వలే ఈ ఏడాది కూడా ఈనెల 14 జూన్ 5 వరకు సుమారు 22 రోజులు వేసవి సెలవులు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. అంతే కాకుండా మార్కెట్ యార్డులకు జూన్ 6న అమావాస్య సందర్భంగా సెలవు ఉన్నందున జూన్ 7 శుక్రవారం నుంచి పునఃప్రారంభమవుతుందని యథావిధిగా క్రయవిక్రయాలు ఉంటాయని తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గమనించాలని సెక్రటరీ ప్రవీణ్ కుమార్ కోరారు.

సత్తుపల్లి కాంగ్రెస్‌లో వర్గపోరు


కాకర్లపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే మట్టా వర్గీయులు

- మాజీ మంత్రి సంబానికి వ్యతిరేకంగా నిరసన
- కాకర్లపల్లి వస్తే అడ్డుకుంటామంటూ ఎమ్మెల్యే వర్గీయుల అల్టిమేటం
- కాకర్లపల్లిలో ప్రెస్‌మీట్ రద్దు చేసుకున్న సంబాని
- కల్లూరులో నాయకుడి ప్రచారం నిలువరించిన వైనం

సత్తుపల్లి, మే 7: సత్తుపల్లి నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్‌లో విచిత్ర పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల విపక్షం నుంచి అధికార పార్టీలోకి కొందరు ప్రజాప్రతినిధులు చేరాలని ప్రయత్నించిన సందర్భంలో కొందరిని మాత్రమే పార్టీలో చేర్చుకొని మరి కొందరిని చేర్చుకోలేదు. ఈ విషయం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. బీఆర్‌ఎస్‌కు చెందిన సత్తుపల్లి మునిసిపల్ కౌన్సిలర్లు కొందరు అధికార పార్టీలోకి చేరేందుకు ప్రయత్నాలు చేశారు. వీరిలో ఇద్దరిని మాత్రమే చేర్చుకున్నారు. మరి కొందరిని చేరికను నిలువరించారు. దీనికి కారణంగా సదరు కౌన్సిలర్లు వేరే నాయకుడి ద్వారా సంప్రదింపులు జరపటం వల్లనే చేరికలకు బ్రేక్ పడిందని పార్టీలో చర్చ జరిగింది. మరో పక్క కల్లూరు పట్టణంలో లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేస్తున్న పట్టణ నాయకుడిని కొందరు అడ్డుకోవటంతో సదరు నాయకుడు ఆయన అనుచరులు తీవ్ర మనస్తాపానికి గురైనట్లు చెపుతున్నారు. అడుగడునా తమకు అవమానాలు జరుగుతున్నాయని అలాంటప్పుడు ప్రచారానికి దూరంగా ఉండటమే మేలని కొందరు నాయకులు అభిప్రాయ పడ్డారు. దీంతో మంత్రి పొంగులేటి అనుచరులు వారికి సర్ధిచెప్పినట్లు సమాచారం ముందు ఎన్నికల ప్రక్రియ సక్రమంగా పూర్తి చేయాలని తరువాత మిగిలిన విషయాలు మాట్లాడదామంటూ అభ్యర్థి తరపున కొందరు సర్ధిచెప్పినట్లు ప్రచారం జరిగింది.

తాజాగా సంబానికి వ్యతిరేకంగా ఆందోళన

మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ తమ గ్రామం రావొద్దంటూ, వస్తే అడ్డుకుంటామని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి. కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ వర్గీయులు మంగళవారం సత్తుపల్లి మండలం కాకర్లపల్లిలో కాంగ్రెస్ జెండాలతో ఆందోళన నిర్వహించారు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన సంబాని చంద్రశేఖర్ కాకర్లపల్లిలోని తన అనుచరుడి పరామర్శించి అక్కడే లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డికి మద్దతుగా ప్రెస్‌మీట్ నిర్వహిస్తారని సంబాని వర్గీయులు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాగమయి, కాంగ్రెస్ నాయకుడు దయానంద్ వర్గీయులు పెద్ద సంఖ్యలలో పార్టీ జెండాలతో రోడ్డుపైకి వచ్చి నిరసన తెలుపుతూ ఆందోళన చేసారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌లో చేరి కాంగ్రెస్ అభ్యర్థి రాగమయి ఓటమి కోసం పని చేసిన సంబాని చంద్రశేఖర్ తమ గ్రామం వస్తే అడ్డుకుంటామని చెప్పారు. గత ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల కంటే కాకర్లపల్లిలో కాంగ్రెస్‌కు అత్యధిక మెజారిటీ వచ్చిందని, అలాంటిది కనీసం స్థానిక కాంగ్రెస్ కేడర్‌కు చెప్పకుండా సంబాని రావటం ఏమిటన్నారు. ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా వర్గాలు సృష్టించే ప్రయత్నం సంబాని చేస్తున్నారని ఆరోపించారు. కాకర్లపల్లిలో సంఘటనతో సంబాని చంద్రశేఖర్ ప్రెస్ మీట్ రద్దు చేసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నుంచి పిలుపు రావటంతో ఆయనను కలిసేందుకు సంబాని వెళుతున్న కారణంగా ప్రెస్‌మీట్ రద్దు అయినట్లు సంబాని వర్గీయులు పోస్టింగ్ పెట్టారు. మొత్తంగా ఈ నియోజకవర్గంలో అధికార పార్టీలో జరుగుతున్న పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి.

కంచుకోటలో నాదే గెలుపు

- మాది మొదటి నుంచీ కాంగ్రెస్ కుటుంబమే.. నేను పక్కా లోకల్..
- ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి

(5వ పేజీ తరువాయి)

కమ్యూనిస్టులు కలిసి రావడం అదనపు బలం.

ప్ర: బీఆర్‌ఎస్ బీజేపీలు తమనే గెలిపించాలని కోరుతున్నాయి.. కాంగ్రెస్‌వి అబద్ధపు ప్రచారాలని విమర్శిస్తున్నాయి. రైతుబంధు, రైతురుణమాఫీ చేయలేదని చెబుతున్నారు.దీనికి మీ సమాధానం?

జ: రాష్ట్రంలో బీఆర్‌ఎస్, కేంద్రంలో బీజేపీ పదేళ్లుగా అధికారంలో ఉన్నా రాష్ట్రానికి, జిల్లాకు ఏ మేలు జరగలేదు. రైతుబంధు పూర్తిగా ప్రభుత్వం అందిస్తుంది. రైతు రుణమాఫీ ఆగస్టు 15 నాటికి చేస్తామని సీఎం చెప్పారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉండగా రుణమాఫీ చేయలేదు. దళితులకు 3 ఎకరాల భూమి ఇవ్వలేదు. కానీ సీఎం రేవంత్‌రెడ్డి.. కేవలం 140 రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలుచేశారు. రైతురుణమాఫీ డెడ్‌లైన్ చెప్పారు. బీఆర్‌ఎస్‌ను ఎవరూ నమ్మడంలేదు. అసెంబ్లీ ఎన్నికల కంటే ఈసారి ఘోర పరాజయం ఉంటుంది. బీజేపీ పదేళ్ల పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు. రైతులకు గిట్టుబాటు ధరలేదు. నిత్యాసవర ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు భారీగా పెంచారు. అందుకే ఇటు కేసీఆర్‌ను, అటు మోదీని ప్రజలు నమ్మడంలేదు. ఈ ఎన్నికల్లో ఇద్దరికి గుణపాఠం తప్పదు.

ప్ర: లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించి మీరు ఎలాంటి హామీలు ఇస్తున్నారు?

జ: నేను ప్రత్యేకంగా ఎలాంటి హామీలు ఇవ్వడంలేదు. స్థానికంగా అవసరాలు తీర్చడం నా కర్తవ్యం. ప్రజలు కోరుకున్న పనులు చేయడం నా ప్రాధాన్యత. అయితే ఖమ్మం జిల్లాలో ఒక యూనివర్సిటీ ఏర్పాటు అవసరం ఉంది. కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టు కావాలని అడుగుతున్నారు. జిల్లాలో జాతీయ రహదారులకు నిధులు, కొత్త రైల్వేలైన్ల ఏర్పాటు, కొత్తగూడెంలో కేంద్రీయ విద్యాలయం, నవోదయ విద్యాలయం ఏర్పాటు, విద్యా, వైద్యం అవసరాలకు మెరుగైన వసతుల ఏర్పాటు గురించి ప్రజలకు వివరిస్తున్నా. కేటీపీఎస్ విస్తరణ,సింగరేణి కార్మికులకు వృత్తి పన్ను మినహాయింపు, సింగరేణి పరిరక్షణకు కృషిచేస్తానని చెబుతున్నా. అలాగే ఎంపీగా గెలిస్తే కేంద్రానికి, రాష్ట్రానికి అనుసంధాన కర్తగా ఉండి ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గానికి కేంద్ర, రాష్ట్రాల నిధులు తీసుకువస్తాను. అలాగే ఆయా సంక్షేమ పథకాలు అమలు చేయించడంలో కీలక పాత్ర పోషిస్తా.



ప్ర: అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీలు వచ్చాయి...ఈసారి ఆ స్పందన మీకు లభిస్తుందా?

జ: తప్పక లభిస్తుంది. ఎక్కడకు వెళ్లినా ఆదరణ చూపుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను ఇంటికి పంపించారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో మోదీని ఇంటికి పంపించేందుకు, కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ప్రజలు ఉత్సాహం చూపుతున్నారు. ఇండియా కూటమితో కాంగ్రెస్, వామపక్షాల ఐక్యత ద్వారా భారీ మెజారిటీ వస్తుందన్న విశ్వాసం ఉంది. ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్‌కు కంచుకోట లాంటిది.

బీఆర్‌ఎస్ అభ్యర్థులదే గెలుపు

- మహబూబాబాద్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కవిత
- టేకులపల్లి, కామేపల్లి, భద్రాచలంలో ప్రచారం


టేకులపల్లిలో మాట్లాడుతున్న మహబూబాబాద్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కవిత

టేకులపల్లి/కామేపల్లి/భద్రాచలం, మే 7: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ పుంజుకుంటుందని, పార్లమెంటు ఎన్నికల బరిలో నిలిచిన బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులందరూ విజయంసాధించడం ఖాయమని బీఆర్‌ఎస్ పార్టీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం టేకులపల్లిలోని దాసుతండాలో జరిగిన బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అబద్ధపు హామీలు ఇచ్చి, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారం దక్కించుకొందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో ఎస్సీ, ఎస్టీలకు ఒరిగిందేమి లేదన్నారు. గిరిజనుల అభ్యున్నతి ఒక్క బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే తప్పనిసరిగా బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, బేతంపూడి సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్‌రావు, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యం..

కామేపల్లి: బీఆర్‌ఎస్ పార్టీతో సంక్షేమం అభివృద్ధి సాధ్యమని మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. మంగళవారం కామేపల్లి మండలం కొత్తలింగాలలో బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాదించిందని అన్నారు. బూటకపు మాటలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ బీఆర్‌ఎస్ నాయకులు దిండిగల రాజేందర్, అంతోటి అచ్చయ్య, శెట్టి శ్రీనివాస్, వడియాల క్రిష్ణారెడ్డి, మూడ్ క్రిష్ణప్రసాద్, మల్లెంపాటి శ్రీనివాసరావు, సామా మోహన్‌రెడ్డి, కాత్రాల రాంబాబు, భట్టు శంకర్ బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డగా వస్తున్నా.. ఆదరించండి

భద్రాచలం: కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని నాలుగు నెలల కాలంలోనే రైతాంగం నానా ఇబ్బందులు పడుతుందని బీఆర్‌ఎస్ అభ్యర్థి మాలోతు కవిత అన్నారు. భద్రాచలంలో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడుతూ రైతుల ఉచిత కరెంటు, ఆడబిడ్డలకు తులం బంగారం, రూ.2,500 డబ్బులు ఎటుపోయాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ, సత్యాలు, ఆకోజుసునీల్, రేపాక పూర్ణచంద్రరావు, ఉడతా రమేష్, దనం, సీతామహాలక్ష్మి, కోలా రాజు, సూరిబాబు, రమాదేవి, పట్టాభి, నర్సింహులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా హోం ఓటింగ్

- వేలాదిమంది వృద్ధులు, దివ్యాంగులకు దక్కని అవకాశం


ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం దక్కని చెన్నారెడ్డి

తల్లాడ, మే 7: పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రవేశపెట్టిన ఇంటి నుంచి ఓటుహక్కును వినియోగించుకునే హోం ఓటింగ్ కార్యక్రమం మొక్కుబడిగా సాగుతుంది. ఖమ్మం జిల్లాలో వేలాదిమంది వృద్ధులు, దివ్యాంగులు హోం ఓటింగ్ ద్వారా ఇంటి వద్దనే ఓట్ హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కోల్పోయారు. వయోభారం, వైకల్యం వల్ల పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటుహక్కు వినియోగించుకోలేని వృద్ధులు, దివ్యాంగులు ఇంటివద్దనే ఓటు వేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం హోం ఓటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. దీని ద్వారా 85సంవత్సరాలు పడిన వయస్సున వృద్ధులు, 40శాతానికి మించి వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం కల్పించింది. ముందుగా హోం ఓటింగ్ విధానం గురించి అర్హులైన వృద్ధులు, దివ్యాంగులకు అవగాహన కల్పించకపోవడంతో ఇంటి వద్ద ఓటువేసే అర్హత ఉన్నప్పటికీ వేలాదిమంది అవకాశాన్ని కోల్పోయారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో హోమ్ ఓటింగ్‌కు ఖమ్మంజిల్లాలో 32,663మంది అర్హులైన వృద్ధులు, దివ్యాంగులుండగా వీరిలో కేవలం 2534మందికి మాత్రమే హోం ఓటింగ్ ద్వారా ఇంటి వద్ద ఓటువేసే అవకాశం దక్కింది. వీరిలో జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గంలో 632మంది, ఖమ్మంలో 552, మధిరలో 539, వైరాలో 406మంది, పాలేరులో 405మంది చొప్పున వృద్ధులు, దివ్యాంగులున్నారు. ఈనెల నాల్గోతేదీ నుంచి హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. బ్యాలెట్ పేపర్ పద్ధతిలో హోమ్ ఓటింగ్ నిర్వహిస్తున్నారు. గెజిటెడ్, రెవెన్యూ అధికారులు, వీడియోగ్రాఫర్, సంబంధిత బీఎస్‌వోలతో కూడిన ప్రత్యేక బృందాలతో ఏర్పడి క్షేత్రస్థాయిలో హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నారు. ఇదిలా ఉండగా హోం ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించకపోవడంతో హోం ఓటింగ్ ద్వారా ఓటు వేసే అర్హత ఉన్నా అవకాశం దక్కని వేలాదిమంది వృద్ధులు, దివ్యాంగులు నిరాశకు గురవుతున్నారు. ప్రస్తుతం ఎండలు మండుతున్న దృష్ట్యా పార్లమెంట్ ఎన్నికలు జరిగే ఈనెల 13వతేదీన వృద్ధులు, దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు ఏమేరకు వస్తారో పోలింగ్‌శాతం ఎంతవరకు పెరుగుతుందో వేచిచూడాల్సి ఉంది.

మీ రైతుబిడ్డను కాపాడుకోవాలి

- ప్రజలతో ఏకం కావాలి.. - గడపగడపకు వెళ్లి ఓట్లు అడగాలి - నామాను గెలిపించుకోవాలి: వనమా


సుజాతనగర్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న నామా

కొత్తగూడెం, మే 7 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తలు, ప్రజలతో మమేకమై పని చేయాలని బీఆర్‌ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. కొత్తగూడెంలో ముఖ్య కార్యకర్తలు, బూత్ లెవల్‌కమిటీ సభ్యులతో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడపగడపకు వెళ్లి ఓటర్లను కలిసి ఓట్లు అడగాలని కార్యకర్తనలు కోరారు. ఈ జిల్లా రైతు బిడ్డను కడుపులో పెట్టుకుని కాపాడుకోవా ల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని పేర్కొన్నారు. మీ బిడ్డగా ఆధరించి పార్లమెంట్‌కు పంపిస్తే మరింత అభివృద్ధి చేసి తలలో నాలుకగా ఉంటానన్నారు. పిలిస్తే పలికే తనకు ఓటు వేసి దీవించాలని అన్నారు. కాంగ్రెస్ హామీలపై నిలదీసి తగిన గుణపాఠం చె ప్పాలన్నారు. అనంతరం మాజీమంత్రి వనమా వెంకటేశ్వరావు మాట్లాడుతూ అందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉండే నామాను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎంతో అభివృద్ధి చేసిన తనను ఓడించారని కనీసం ఇప్పటికైన మళ్లీ ఆ తప్పు చేయకుండ నామా ను గెలిపించుకోవాలంటూ కంటినీటి పర్యంతమయ్యారు. కార్యక్రమంలో పార్టీ కొత్తగూడెం ఇంచార్జీ ఉప్పల వెంకట రమణ, వనమా రాఘవ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, జడ్పీటీసీ , ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ బూత్‌స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాయ మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దు

సుజాతనగర్: ప్రజలు స్థానికుడునైనా తనను ఆదరించి అక్కున చేర్చుకొని ఎన్నికలలో గెలిపిస్తే ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధికి పాటుపడతానని బీఆర్‌ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సాయంత్రం ఆయన రాజ్యసభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలసి మండల కేంద్రమైన సుజాతనగర్‌లో రోడ్‌షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ది అబద్ధాల కోరు ప్రభుత్వమని, 6 గ్యారెంటీలను ఆభాసుపాలు చేసిందని, ఈ ప్రభుత్వం ఎంతో కాలం ఉండదని పేర్కొన్నారు. మరోసారి కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపో వద్దని కోరారు. తనపై పోటీచేస్తున్న ఇద్దరు అభ్యర్థులు స్థానికులు కాదని ప్రజలు దీనిని గమనించాలని కోరారు.

కాంగ్రెస్ చెప్పేవన్ని పచ్చి అబద్ధాలే: పువ్వాడ

ఖమ్మంకార్పొరేషన్: కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలని మాజీమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ విమర్శించారు. బీఆర్‌ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ మంగళవారం రాత్రి త్రీటౌన్‌ప్రాంతంలోని 17, 27, 28, 29 డివిజన్లలో, వన్‌టౌన్ పరిధిలోని షాదీఖానా వద్ద కార్నర్ మీటింగులు నిర్వహించారు. పువ్వాడ మాట్లాడుతూ యువతు లకు స్కూటీలు ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ఒకప్పుడు త్రీటౌన్ ప్రాంతంలో నివాసం ఉండాలంటే గోస పడేవారని, బీఆర్‌ఎస్ ప్రభుత్వహయాంలో జరిగిన అభివృద్ధి మీకళ్లముందే కనిపిస్తున్నదన్నారు. 11కిలోమీటర్ల మేర మురుగునీటితో ఉన్న గోళ్లపాడు ఛానెల్‌ను బాగుచేసింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావును గెలిపించాలని మాజీమంత్రి పువ్వాడ కోరారు. ఈ సమావేశాల్లో బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ,షేక్ మక్బూల్, దోన్‌వాన్ సరస్వతి, దాదె అమృతమ్మ, నాయకులు గుండాల కృష్ణ, రుద్రగాని ఉపేందర్, ధనాల శ్రీకాంత్, యర్రా అప్పారావు, దడాల రఘు, బత్తుల మురళి, గడ్డం త్రిలోక్, గార్లపాటి సంతోష్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, బూత్‌లెవల్ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

సరిహద్దుల వద్ద నిఘా పటిష్ఠం చేయాలి

- ఎస్పీ రోహిత్‌రాజ్, సీపీ సునీల్‌దత్
- అంతరాష్ట్ర, అంతర్‌జిల్లా చెక్‌పోస్టుల తనిఖీ

కొత్తగూడెం, మే 7 (ఆంధ్రజ్యోతి): రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా చెక్‌పోస్టులను మంగళవారం భద్రాద్రి ఎస్పీ రోహిత్ రాజు తనిఖీ చేశారు. జిల్లాలో 12 అంతర్‌రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులను, 4 అంతర్ జిల్లా సరిహద్దుచెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నా రు. ఈ చెక్‌పోస్టుల ద్వారా, జిల్లా పోలీసులు చేపట్టిన వివిధ తనిఖీ ల్లో జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.1,19,50,531ల నగదు, రూ.16,37,324ల విలువ గల 2502 లీటర్ల మద్యాన్ని, రూ.2,06,85,300 విలువ గల 828కేజీల గంజాయిని, స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి మొత్తం రూ.3,53,95,155లను స్వాధీనం చేసుకున్నామన్నారు. పెనగడప, అళ్లపల్లి, అశ్వరావుపేటలో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులను సందర్శించారు. అనంతరం అశ్వరావుపేటలో గల అగ్రికల్చర్ యూనివర్శిటిలో ఏర్పాటు ఏసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూం వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఎస్పీ వెంట పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, అశ్వారావుపేట, సీఐ జితేందర్‌రెడ్డి, ఎస్‌ఐలు శ్రీనివాస్, శివరామకృష్ణ, దమ్మపేట ఎస్‌ఐ సాయికిషోర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలుగొద్దు: సీపీ

కూసుమంచి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం అక్రమ రవాణా జరుగకుండా పోలీస్ సిబ్బంది గట్టి నిఘా ఉంచాలని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆదేశించారు. ఖమ్మం జిల్లా సరిహద్దు కూసుమంచి మండలం నాయకన్‌గూడెం వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు ఇరువైపులా వచ్చిపోయే వారిని క్షణ్ణంగా తనిఖీలు చేయాలని ఆదేశించారు. తనిఖీల కారణంగా సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజలు ఎవరైనా నగదు వెంటబెట్టుకుని ప్రయాణాలు చేయాల్సి వస్తే ఆధారాలు కలిగి ఉండాలని, లేనిపక్షంలో జప్పు చేయాల్సి వస్తుందని తెలిపారు.

కేంద్రంలో బీజేపీ పాలనకు స్వస్తి పలకాలి

- ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి - కొత్తగూడెం ప్రకాశంమైదానంలో ఎన్నికల ప్రచారం


కొత్తగూడెం ప్రకాశంమైదానంలో వాకర్స్‌తో మాట్లాడుతున్న త్రిపుల్‌ఆర్

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్/చుంచుపల్లి మే 7: ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి(ఆర్‌ఆర్‌ఆర్) కొత్తగూడెం ప్రకాశం మైదానంలో ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం చేపట్టారు. వాకర్స్‌తో పాటు వివిధ క్రీడా విభాగాల క్రీడాకారులతో మాట్లాడి ఓటును అభ్యర్థించారు. చేతి గుర్తుపై తమ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజారీటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణాలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి కొద్ది రోజులే గడిచినప్పటికి ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారంటీలలో ఐదు పథకాలను అమలు చేస్తుందన్నారు. కేంద్రంలో బీజేపీ పాలనకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో వీరి వెంట ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డీనేటర్ నాగ సీతారాములు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళీ, కోనేరు చిన్నీ, ఊకంటి గోపాలరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, కె.వీరబాబు, కరీంపాషా, తదితరులు పాల్గొన్నారు.

మిత్ర పక్షాలు సహకరించాలి : రఘురాంరెడ్డి

చుంచుపల్లి: ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో గెలిపించే బాధ్యతను మిత్ర పక్షాలైన సీపీఐ, సీపీఎం, టీజేఎస్, అనుబంధ సంఘాలు తీసుకోవాలని అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి కోరారు. మంగళవారం విద్యానగర్‌లోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మిత్ర పక్షాలనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్, కేంద్రంలో బీజేపీ పరిపాలనపై ప్రజలు విసుగెత్తారని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో ఏ విధంగా పట్టం కట్టారో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మరో మారు ఓటు వేసేలా ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కార్యకర్తలు, నాయకులు, సింగరేణి ఉద్యోగులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌తో పాటు మిత్ర పక్ష నాయకులు ఆళ్ళ మురళీ, నాగేంద్రత్రివేద్రి, చీకటి కార్తీక్, కాల్వ నాగభూషణం, మల్లెల రామనాధం, శివ, ఎస్‌కె.గౌస్‌పాషా, విప్లవరెడ్డి, జల్లి కిరణ్, లక్ష్మణ్‌రావు, కుమారస్వామి, చిలక రాజయ్య, మోహన్‌రెడ్డి, కొప్పుల కుమార్, సకినాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయం తథ్యం

కొత్తగూడెం, మే 7 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో సీపీఐ, సీపీఎం, టీజేఎస్ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కొత్తగూడెం పట్టణంలోని శేషగిరిభవన్‌లో సీపీఐ అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్లమెంటరీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. జరగనున్న పార్లమెంటరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. దేశంలో మోదీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మిత్రపక్షాలు బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వంగ వెంకట్, కిష్టఫర్, వట్టికొండ మల్లికార్జున్, రమణమూర్తి, వీరస్వామి, గిద్దాడ నగేష్, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళీ, నాగేంద్ర త్రివేది, శివ ప్రసాద్, సీపీఐ నాయకులు నేరెళ్ల రమేష్, రామనాథం, మేరెడ్డి జనార్ధన్ రెడ్డి, ఆసీఫ్, అబీద్, ఉర్దుఘర్ ఛైర్మన్ నయిం ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

ప్రధానిగా మోదీ హ్యాట్రిక్ ఖాయం

- ఖమ్మం లోక్‌సభ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు


ర్యాలీలో మాట్లాడుతున్న వినోదరావు

వైరా, మే 7: కేంద్రంలో ప్రధాని మోదీ మూడోసారి అధికారంలోకి రావడం తథ్యమని ఖమ్మం బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు, జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్‌రెడ్డి జోస్యం చెప్పారు. ఖమ్మం నియోజకవర్గంలో ఎంపీగా తనను గెలిపించాలని కోరుతూ మంగళవారం వైరాలో వినోదరా వు బీజేపీ. టీడీపీ, జనసేన, ఎంఆర్పీఎస్ నాయకులతో కలిసి బైక్ ర్యాలీతో రోడ్‌షో నిర్వహించారు. బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, కాకతీయ వంశస్థుడు బస్తర్‌రాజ్ కమల్ చంద్ర భంజ్‌దేవ్ కాకతీయతో కలిసి వినోదరావు ఈ రోడ్‌షో చేశారు. వినోదరావు, సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ప్రధాని మోడీదేనని పేర్కొన్నారు. ఖమ్మంలో వినోదరావు సునాయాసంగా గెలుస్తారని సుధాకర్‌రెడ్డి జోస్యం చెప్పారు. సాయిబాబా మందిరంలో వినోదరావు తదితరులు పూజలు నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, శ్యామ్‌రాథోడ్, నెల్లూరి కోటేశ్వరరావు, రంగా కిరణ్, ఏలే భద్రయ్య, మనుబోలు వెంకటకృష్ణ, పాల్గొన్నారు.

రిజర్వేషన్ల రద్దుపై కాంగ్రెస్ అసత్యప్రచారం

వైరా కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు రద్దవుతాయని కాంగ్రెస్ చేస్తున్న అసత్యప్రచారాన్ని ప్రజలు నమ్మోద్దని కాకతీయ వంశీస్థుడైన భస్తర్ మహారాజ్ కమల్ చంద్ర భంజ్‌దేవ్ కాకతీయ పేర్కొన్నారు. కాంగ్రెస్ తప్పుడు ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చివేస్తారనే కాంగ్రెస్ అసత్యప్రచారాన్ని కూడా నమ్మోద్దని స్పష్టం చేశారు. ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం వైరాలో బీజేపీ, టీడీపీ, జనసేన, ఎంఆర్పీఎస్ శ్రేణు లతో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన ప్రసంగించారు. ఖమ్మంలో బీజేపీ అభ్యర్థి వినోదరావు విజయంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

మోదీతోనే దేశాభివృద్ధి

దమ్మపేట: ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ అధికారంలోకి రావాలి మోడి ప్రధానమంత్రి కావాలని కాకతీయవంశస్తుడు 22వ వంశానికి చెందిన బస్తర్ రాజు (మహరాజ్ కమల్‌రాజ్), మాజీమంత్రి విజయరామారావు అన్నారు. దమ్మపేటలో అశ్వారావుపేట నియోజకవర్గస్థాయి కమలదళం శంఖారావ సభ మంగళవారం సాయంత్ర జరిగింది.

గెలుపు ఖాయం.. భారీ మెజార్టీపైనే దృష్టి

- మంత్రి పొంగులేటి - ఉమ్మడి ఖమ్మంజిల్లాకు ముగ్గురు మంత్రుల అండ - హామీలన్ని నెరవేర్చుతాం


మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

దమ్మపేట, మే 7: ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గెలుపు ఖాయమైందని మెజార్టీ లెక్కతేలాల్సి వుందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గండుగులపల్లిలో అశ్వారావుపేట నియోజకవర్గ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈసమావేశానికి హజరైన పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతు గత శాసనసభ ఎన్నికల్లో ఎన్ని అటుపోటులు వచ్చిన దైర్యంగా ఎదుర్కొని సమైఖ్యంగా పోరాటం చేసి ప్రత్యర్థి పార్టీని ఓడించటంలో ఖమ్మంజిల్లా కీలకమైందని మీ సహకారంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. అదేస్పూర్తితో కాంగ్రెస్ ఎంపీ రఘురాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని శ్రీనివాసరెడ్డి పిలుపు నిచ్చారు. అశ్వారావుపేట నియోజకవర్గం చిన్నదైన ఎంపీ అభ్యర్థికి 60 వేల ఓట్ల మెజార్టి రావటం ఖాయమన్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వ్యూహాత్మకంగా ప్రణాళికబద్ధంగా కృషిచేస్తున్నారని పొంగులేటి అభినందించారు. ఖమ్మంజిల్లాకు ముగ్గురు మంత్రులు తుమ్మల, భట్టి, తాను అండగా వున్నామని ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత తమదని అన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాని కావటంఖాయమని దానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించటం మన బాధ్యత అన్నారు. పాత కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యత నిస్తూనే అందరి కాపాడుకొనె బాధ్యత తమదన్నారు.

ఎన్నికల అనంతరం కొత్త రేషన్‌కార్డులు ఇవ్వటంతో పాటు అర్హులైన వారందరికి పింఛన్లు ఇస్తామని వాటితో పాటు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వటం జరుగుతుందన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గానికి 5వేల ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు చేస్తున్నాని నేనే మంత్రిని కాబట్టి ఇదే జీవోగా బావించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ముగ్గుపోసే టప్పుడు మంత్రి తుమ్మల తాను ప్రతి గ్రామం వస్తామని అన్నారు. అంతకు ముందరు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, పామాయిల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రాంచంద్రప్రసాదు, బాలసాని లక్ష్మి నారాయణ, జూపల్లి రమేష్, సీపీఎం నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య, టీడీపీ నాయకులు కట్రం స్వామిదోర, సీపీఐ నాయకులు మాట్లాడుతు అందరం సమైఖ్యంగా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేయాలని అదేవిధంగా ప్రధానమంత్రిగా రాహుల్‌గాంధీచేయాలంటే మనమంతా కష్టపడి కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలన్నారు. ఈసమావేశానికి దమ్మపేట, అశ్వారావుపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

'విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి'

మధిర, మే 7: ప్రతి ఒక్కరూ విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఈ సురేంద్ర అన్నారు. మంగళవారం శ్రీరస్తు ఫంక్షన్ హాలులో విద్యుత్ భద్రతా వారోత్సవాల సందర్భంగా డివిజన్ స్థాయిలో విద్యుత్ ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యుత్ ప్రమాదాలపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం భద్రతా పరికరాలను సిబ్బందికి పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో డీఈ కృష్ణ, మధిర ఏడీఈ అనురాధ, మధిర, రూరల్, ఎర్రుపాలెం, మామునూరు ఏఈలు అనిల్‌కుమార్, నాగేశ్వరరావు, అనూష, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం మన బాధ్యత: గోపినాథ్

ఖమ్మంచర్చికాంపౌండ్, మే7: రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం మన అందరి కర్తవ్యమని ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్ పేర్కొన్నారు. మంగళారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం దేశ ప్రజలందరికి ధర్మశాస్త్రమని, దానివల్లనే ప్రపంచంలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు లభించిదన్నారు. నేడు ఎస్ఆర్ కన్వెన్షన్ ఏసీ ఫంక్షన్‌హాల్‌లో సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసెమినార్‌లో ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్, ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు జస్టిస్ చంద్రకుమార్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. దేశం ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో 35వస్థానంలో ఉందని, మతపరమైన ఉద్రిక్తతలు ప్రజల మధ్య ద్వేషాన్ని పెంచి మతరాజకీయాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. ఈసమావేశంలో దేవరెడ్డి విజయ్, ఇలియాస్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి

» మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

వాజేడు, మే 7: మతోన్మాద బీజేపీని రాష్ట్ర ప్రజలు ఓడించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం వాజేడు మండల కేంద్రంలో పర్యటించారు. వాజేడు, వెంకటాపురం, చర్ల మండలాలలకు చెందిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చి రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితే రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్పగించిన బాధ్యతను ప్రజా ప్రతినిధులు తీసుకొని ప్రజాభివృద్ధికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కృషి చేయాలన్నారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ గెలిచిందని, ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో సైతం అంతే మెజార్టీ సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఇది ఇలా ఉండగా వాజేడుకు చెందిన మాజీ సర్పంచ్ కృష్ణ మండల కేంద్రంకు బస్సులు రావటం లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన మంత్రి తుమ్మల ఆర్‌టీసీ ఎండీ సజ్జనార్‌కు ఫోన్ చేసి తక్షణమే బస్సు సర్వీసు ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మారు మూల ప్రాంతాలకు బస్సు సర్వీసులు నడపాలని సజ్జనార్‌కు సూచించారు. అనంతరం పలువురు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు.

మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు తనకు ఎటువంటి విభేదాలు లేవని ప్రస్తుత భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం వాజేడులో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంకు విచ్చేసిన ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో తాను గెలిచి ఉండచ్చని కాని గతంలో జరిగిన ఎన్నికల్లో వీరయ్య గెలుపొందారని గెలుపోటములు ఎన్నికల్లో సహజమన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వీరయ్య, టీపీసీసీ సభ్యులు నల్లాపు దుర్గాప్రసాద్, నున్నా రామకృష్ణ, ముఖ్య నాయకులు చింతిర్యాల రవికుమార్, తోటకూర రవిశంకర్, విశ్వనాథప్రసాదబాబురాజు, కల్యాణ్‌వర్మ, విక్రాంత్ వర్మ, డెనార్జునరావు, పూనెం రాంబాబు, వెంకటాపురం, చర్ల జడ్పీటీసీలు పాయం రమణ, ఇర్పా శాంత, దాట్ల వాసు, శరత్, ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

ఇల్లెందులో బీఆర్ఎస్‌కు షాక్

ఇల్లెందుటౌన్, మే 7: ఇల్లెందు బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు మంగళవారం రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఇల్లెందు మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ జానీపాషా, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు, డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, 4వ వార్డు కౌన్సిలర్ అజాం, 16వ వార్డు కౌన్సిలర్ గిన్నారపు రజిత, మాజీ కౌన్సిలర్ పర్రె స్వర్ణలతతోపాటు పట్టణ నాయకులు, దళిత సంఘం నాయకులు మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని మంత్రి నివాసరంలో ఈ చేరికల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇల్లెందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తొడ్కా డానియల్, ప్రధాన కార్యదర్శి ఎండి. జాఫర్, తెలంగాణ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, వడియాల చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

'కేసుల పరిష్కారానికి కృషి చేయాలి'

ఖమ్మం లీగల్ మే 7: న్యాయవాదులు కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.రాజగోపాల్ అన్నారు. మంగళవారం జిల్లా బార్ అసోసియేషన్ హాల్లో బార్ అసోసియేష్ అధ్యక్షుడు నేరెళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన పరిచయ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.రాజగోపాల్, మరోక న్యాయాధికారి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయాధికారి కె.వి.చంద్రశేఖర్ రావు, అడిషనల్ సీనియర్ సివిల్ న్యాయాధికారి ఎం.కల్పనల పరిచయ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో న్యాయాధికారులు కె.ఉమాదేవి, వెంపటి అపర్ణ, ఎం.అర్చన, డి.రాంప్రసాదరావు, కాసరగడ్డ దీప, బి.రజని, ఏపూరి బిందుప్రియ, వినుకొండ మాధవి, బార్‌అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతనిప్పు వెంకట్ కొల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలనూ.. మా అమ్మాయిలా చూసుకుంటారు

» ఎనీసెంటర్.. సింగిల్ హ్యాండ్.. రఘురాంరెడ్డి

» కొత్తగూడెం ఆత్మీయ సమ్మేళనంలో హీరో వెంకటేష్

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, మే 7: ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి ఆయన కోడలైన తన బిడ్డను చూసుకున్నట్లుగానే భద్రాద్రి జిల్లా ప్రజలందరిని ప్రేమానురాగాలతో చూసుకుంటారని హీరో వెంకటేశ్ భరోసా ఇచ్చారు. "ఎనీ సెంటర్ సింగిల్ హ్యాండ్ రఘురామరెడ్డి" అంటూ కితాబిచ్చారు. కొత్తగూడెం క్లబ్‌లో మంగళవారం రాత్రి నిర్వహించిన కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ హస్తం గుర్తుపై ఓటు వేసి రఘురాంరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ హయాంలో ప్రజలందరికి సుపరిపాలన అందిస్తారని స్పష్టం చేశారు. దేశంలో ప్రస్తుత ఉన్న పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సి అవసరం ఉందన్నారు. అందులో భాగంగా ఖమ్మం నుంచి రఘురాంరెడ్డిని గెలిపించుకోవాలన్నారు. సినిమాల ద్వారా అందరినీ అలరించిన తాను ఈ ఎన్నికల వేళ ఒక బాధ్యతతో ప్రజల ముందుకు వచ్చినట్లు తెలిపారు. సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రేణుకాచౌదరి, అభ్యర్థి రఘురాంరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ మాట్లాడారు. తొలుత పద్మశాలి భవన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం వెంకటేశ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ నాగ సీతారాములు, కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాలరావు, కోనేరు సత్యనారాయణ, పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హీరో వెంకటేశ్

బీజేపీకి టీడీపీ మద్దతు పలకడం అభినందనీయం

» ఖమ్మం అభివృద్ధిలో నేనూ పాలుపంచుకుంటా...

» కమ్మ సమ్మేళనంలో బస్తర్ మహారాజు కమల్‌చంద్ర భంజ్‌దేవ్



సమావేశంలో మాట్లాడుతున్న రామానాథం చిత్రంలో బస్తర్ మహారాజ్, బీజేపీ అభ్యర్థి వినోద్‌రావు

ఖమ్మం బైపాస్ రోడ్, మే 7: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి టీడీపీ మద్దతు తెలుపడం అభినందనీయమని బస్తర్ మహారాజు, కాకతీయుల వారసుడు కమల్‌చంద్ర భంజ్ దేవ్ అన్నారు. నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో కమ్మ వారి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బస్తర్ మహారాజు ముఖ్యఅతిథిగా హజరై ప్రసంగించారు. తెలుగువారి కీర్తిని, గౌరవాన్ని ఇనుమడింప చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని, ఆయన స్థాపించిన పార్టీ బీజేపీకి మద్దతు తెలుపడం శుభపరిణామం అని అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబుతో, పురందేశ్వరితో, వారి కుటుంబ సభ్యులతో సత్సంబంధాలు ఉన్నాయని అందరం కలిసి తన స్నేహితుడు తాండ్ర వినోద్‌రావును గెలిపించాలని అన్నారు. నరేంద్రమోదీ తో ఉన్న సన్నిహితంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అందరు కలిసి వినోదరావును గెలిపిస్తే జిల్లా అభివృద్ధి ఆయనతో పాటు తాను కూడా తీసుకుంటానని అన్నారు.

టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు వాసిరెడ్డి రామానాథం మాట్లాడుతూ టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టీడీపీ నాయుకలతో కలిసి సమావేశం ఏర్పాటు చేశామని, ఎన్డీయే కూటమి తరపున, బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు గెలుపునకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు కృషిచేస్తామన్నారు.

బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తనకు మద్దతు తెలపడం సంతోషంగా ఉందని, వారి మద్దతుతో తప్పకుండా ఖమ్మంలో బీజేపీ గెలిచి నరేంద్రమోదీ నాయకత్వంలో ఖమ్మం అభివృద్ధి ఏంటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, ఉప్పల శారద, నున్నా రవికుమార్, కిరణ్, టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్‌చంద్ర, వరలక్ష్మి, లక్ష్మీపతి, కొండబాల కరుణాకర్, మల్లెంపాటి అప్పారావు, గుత్తా సీతయ్య, నున్నా నవీన్, పృథ్వీ, లక్ష్మణ్ తదితరులున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు

» 10లోగా పూర్తిగా ఏర్పాటు చేయాలి » అధికారులతో సమీక్షలో కలెక్టర్ గౌతమ్



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ గౌతమ్

ఖమ్మం కలెక్టరేట్, మే 7: పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల కల్పన పనులు ఈ నెల 10లోగా పూర్తి చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపీడీఓలు, మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన పనుల పురోగతి పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 13న లోకసభ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా పోలింగ్ పార్టీలు పోలింగ్ కేంద్రాలకు ఒక రోజు ముందుగానే చేరుకుంటాయని, దీనికి వీలుగా ఈ నెల 10 లోగా మంజూరు చేసిన పనులన్నీ పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని 438 పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు రూ. 13.50 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒక్కో పాఠశాలకు రూ. 25 నుండి 50 వేలు ముందస్తుగా చెల్లింపులు చేశామన్నారు.ఎంపీడీఓ లకు రూ. లక్ష చొప్పున నిధులు విడుదల చేశామన్నారు. జిల్లాలో కొత్తగా టాయిలెట్ కమ్ బాత్రూంల నిర్మాణాలకు మంజూరి చేసినట్లుఈ పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. గత ఎన్నికల్లో పోలింగ్ సిబ్బందికి నీటి అవసరాలకు సంప్‌లు లేని పాఠశాలలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసినట్లు,అలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా పాఠశాలల్లో సంప్‌ల నిర్మాణాలకు మంజూరి చేశామని వాటిని పూర్తి చేయాలన్నారు.

ఈ సమావేశంలో స్థానిక అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డీఈవో సోమశేఖరశర్మ, జెడ్పీ సీఈవో వినోద్, డీపీవో హరికిషన్, మిషన్ భగీరథ ఎస్ఈ సదాశివ కుమార్, పీఆర్ ఎస్ఈ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఈశ్యామ్ ప్రసాద్, విద్యాశాఖ ఈఈ నాగశేషు, మిషన్ భగీరథ ఈఈలు పుష్పలత, వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మునిసిపల్ ఈఈ కృష్ణలాల్ తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసు కొట్టివేత

ఖమ్మంలీగల్, మే7: ఖమ్మం ఖానాపురం పోలీసుస్టేషన్‌లో 2021ఆగస్టు 8న మంచుకొండ గ్రామానికి చెందిన మందడపు సుధాకర్, మందడపు మాధవరావు, యల్లంపల్లి హనుమంతరావులపై నమోదు చేసిన హత్యాయత్నం నేరపూరి తకుట్ర, ఆయుధ చట్టం అభియోగాలతో నమోదైన కేసును రాష్ట్ర హైకోర్టు జడ్జి సృజన కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు. ఈనెల 2న ఇచ్చిన తీర్పు ప్రతులను మంగళవారం విడుదల చేశారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. భూతగాదాల నేపథ్యంలో ఖమ్మానికి చెందిన తుళ్లూరి శ్రీనివాసరావును హత్య చేసేందుకు, పలువురు రౌడీ షీటర్లకు రూ.30వేల నగదు ఇచ్చి రెండు పెద్దకొడవళ్లు సరఫరా చేశారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు మొత్తం ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఖమ్మం అదనపు అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో విచారణ జరుగుతుంది. తమపై తప్పుడు అభియోగాలతో పోలీసులు కేసు పెట్టారని, ఈకేసును కొట్టి వేయాలని హైకోర్టులో నిందితులుగా ఉన్న వారు సవాల్ చేశారు. దీంతో హైకోర్టులో విచారణ చేసి సరైన సాక్ష్యాధారాలు లేనందున కొట్టివేస్తూ ఆదేశాలు ఇచ్చారు. నిందితుల తరుపున హైకోర్టు న్యాయవాది చరణ్ రెడ్డి, ఖమ్మం అదనపు కోర్టులో సీనియర్ న్యాయవాది కిలారు బాబ్జి వాదించారు.

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురి మృతి



విష్ణేష్

ఖమ్మంక్రైం, మే7: రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొని విద్యార్థి మృతి చెందిన సంఘటన మంగళవారం నగర శివారులో జరిగింది. అర్బన్ పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. వైఎస్ఆర్‌నగర్ కాలనీకి చెందిన ముల్లారపు కృష్ణ కుమారుడు విష్ణేష్(16) ఎస్ఆర్ గార్డెన్ నుంచి వైఎస్ఆర్ కాలనీకి ద్విచక్రవహనంపై వెళ్తుండగా, అదే సమయంలో ఎదురుగా మరో ద్వి చక్ర వాహనం అతి వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈఘటనలో విష్ణేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. రెండో ద్విచక్రవాహనంపై ఉన్న సంగాపు భాస్కర్, ప్రశాంత్‌లకు కూడా తీవ్రగాయాలయ్యాయి. మృతుడు విష్ణేష్ తండ్రి కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



కృష్ణ

తల్లాడ: రోడ్డు ప్రమాదంలో ఆటోడ్రైవర్ దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని మల్సూర్‌తండా వద్ద చోటు చేసుకుంది. కల్లూరు మండలం శాంతినగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ తేళ్లూరి కృష్ణ(62) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల నాయకుడిగా కొనసాగుతున్నారు. మంగళవారం మిట్టపల్లి నుంచి కల్లూరు వెళ్తున్న ఆటోను గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో కృష్ణకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.కొండల్‌రావు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఫోన్లో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కొణిజర్ల: ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పల్లిపాడు వద్ద మంగళవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాది కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి గాంధీనగర్‌కాలనీకి చెందిన కొరడాల రామకృష్ణ(33)ద్విచక్రవాహనంపై ఖమ్మం వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా, పల్లిపాడు వద్ద ఎదురుగా ఖమ్మం వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రామకృష్ణ తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని అన్నంఫౌండేషన్ సభ్యుల సహాయంతో పోలీసులు ఖమ్మం మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ..

ఖమ్మంక్రైం, మే7: రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం నగర పరిధిలో జరిగింది. నగర శివారులోని మల్లెమడుగు వెళ్లే రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని సుమారు 40 ఏళ్ల వయస్సున్న వ్యక్తి మృతి చెంది ఉన్నాడని రైల్వే సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించినట్టు రైల్వే పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతంతో తాపీ మేస్త్రీ ..

అశ్వారావుపేట రూరల్, మే 7: విద్యుదాఘాతంతో తాపీ మేస్త్రీ మృతి చెందిన సంఘటన అశ్వారావుపేటలో జరిగింది. ఆంధ్రాలోని కాకినాడ జిల్లా రౌతంపుడి మండలం బలరామపురం గ్రామానికి చెందిన దాసరి సూరిబాబు(10) తాపీ పని నిమిత్తం అశ్వారావుపేట వచ్చారు. ఇదే క్రమంలో సోమవారం రాత్రి పనులు ముగిసిన తరువాత సూరిబాబు స్నానం చేసి తడిసిన టవల్‌ను పిల్లర్లకు కట్టి ఉన్న మోటారు తీగపై ఆరేస్తుండగా ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. వెంటనే తోటి కార్మికులు స్థానిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీరాముల శ్రీను తెలిపారు.

వడదెబ్బతో భవన నిర్మాణ కార్మికుడు..

పాల్వంచ, మే 7: వడదెబ్బతో భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందాడు. కొత్తగూడెం పరిధిలోని రామవరానికి చెందిన ఈదునూరి కన్నయ్య(55) భవన నిర్మాణ కార్మికుడిగా జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఓ పని విషయంలో పాల్వంచలోని బాపూజీనగర్‌కు తన స్నేహితుడు మహబూబ్‌తో కలసి వచ్చాడు. ఈ క్రమంలో మధ్యాహ్నం ఎండ తీవ్రంగా ఉండటంతో అకస్మాత్తుగా సొమ్మసిల్లి పడిపోయాడు. దీంతో అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు మృతి చెందాడని నిర్ధారించారు. వడదెబ్బతో తన తండ్రి మృతి చెందాడని కన్నయ్య కుమార్తె రోజారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పాల్వంచ టౌన్ ఎస్ఐ బానాల రాము తెలిపారు.

చింతకాని: మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామానికి చెందిన మల్లు వెంకటి (55) వడదెబ్బ తగిలి మంగళవారం మృతి చెందాడు. మృతుడు రైతు కూలీ పనులు చేస్తుండగా ఎండవేడిమికి తాళలేక అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ మృతి చెందాడు.

వసతి గృహాల్లో పనులు త్వరగా పూర్తి చేయాలి

● ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం, మే 7: ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా మరమ్మతులు చేయాలని భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ కాన్ఫరెన్సు హాల్లో ఉమ్మడి జిల్లాలోని స్పెషలాఫీసర్లతో వీడియో కాన్ఫరెన్సు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆశ్రమ పాఠశాల, వసతి గృహాల్లో విద్యార్థులందరూ బెడ్లపైన పడుకోవాలని పాఠశాల గదిలో గాలి, వెలుతురు తప్పనిసరిగా వచ్చేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ నెల 20 నాటికి ఫ్యాన్లు, ట్యూబ్లైట్లు అమర్చాలని, పిల్లలు భోజనాలు చేసిన తర్వాత ప్లేట్లు శుభ్రం చేసే దగ్గర ట్యాంకులను ఏర్పాటు చేయాలన్నారు. ట్యాంకు చుట్టూ మురికి నీరు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు సమకూర్చిన డబుల్‌కాట్ మంచాలు కట్ చేయించి ప్రతి విద్యార్థి మంచాల మీదే పడుకునేలా ఏర్పాట్లు చేయాలని స్పెషలాఫీసర్లను ఆదేశించారు. విద్యార్థులకు ఇంగ్లీషు భాషను ధారాళంగా మాట్లాడటానికి అలాగే ఆంగ్ల విద్యాబోధన బలోపేతం చేయడానికి సంబంధిత సబ్జెక్టు టీచర్లు తెలుగు, హిందీ మినహాయించి మిగతా సబ్జెక్టు టీచర్లకు ఐటీసీ వారి సహకారంతో ప్రత్యేక టెస్టు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయిస్తున్నామని తెలిపారు. మే 15 నాటికి 90 శాతం పనులు పూర్తయ్యేలా సంబంధిత స్పెషలాఫీసర్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజు, గిరిజన సంక్షేమ శాఖ డీడీ మణెమ్మ, ఏడీ అగ్రికల్చర్ భాస్కరన్, ఎఫ్‌డీసీ అశోక్, ఏసీఎంవో రమణయ్య, డీటీఆర్‌వోఎఫ్‌ఆర్ శ్రీనివాస్, ఏటీడీవో నరసింహారావు, ఏపీవో పవర్ మునీర్ పాషా, జేడీఎం జాబ్స్ హరికృష్ణ పాల్గొన్నారు.



సమీక్ష నిర్వహిస్తున్న పీవో ప్రతీక్‌జైన్

హమ్మయ్య...

కొత్తగూడెం/ఖమ్మం కార్పొరేషన్, మే 5 (ఆంధ్రజ్యోతి): నిన్నమొన్నటి వరకు భానుడి ప్రతాపంతో అగ్నిగుండంలా మండిన ఉమ్మడి ఖమ్మం జిల్లా మంగళవారం చల్లబడింది. ఇరు జిల్లాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిశాయి. గాలిదుమారంతో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగి విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. భద్రాద్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెం, పాల్వంచ, పట్టణాల్లో భార గాలిదుమారం వచ్చింది. టేకులపల్లి, ఇల్లెందు, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, కరకగూడెం, బూర్గంపాడు, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, పినపాక మండలాల్లో గాలిదుమారంతో తేలికపాటి జల్లులు కురిశాయి. అశ్వారావుపేట మండలంలో గాలిదుమారంతో మామాడి తోటల్లో కాయలు నేలరాలాయి. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పెనుబల్లి, సత్తుపల్లి, ఏన్కూరు, కల్లూరు, తల్లాడ, వైరా, చింతకాని, మధిర, ఎర్రుపాలెంలో చిరుజల్లులు కురిశాయి.



అశ్వారావుపేటలో వర్షం కురుస్తున్న దృశ్యం

నీటి కోసం వెళ్లి... బావిలో పడిన గేదెలు

చింతకాని, మే 7: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎండలు, వేడిగాలులతో ప్రజలతో పాటు మూగజీవాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. వేడిగాలుల తీవ్రతతో చెరువుల్లో సైతం నీరులేక భూగర్భజలాలు అడుగంటిపోవడంతో మూగజీవాల పరిస్థితి దయనీయంగా ఉంది. మేతకు వెళ్లిన పశువులు తాగునీటి కోసం వెతుక్కుంటూ ప్రమాదవశాత్తూ బావిలో పడిన సంఘటన మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఓ రైతుకు చెందిన 6 గేదెలు దాహం తీర్చుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తూ ఒక దాని వెంట ఒక్కటి బావిలో పడిపోయాయి. బయటకు వచ్చే దారి లేక రాత్రంతా అందులోనే ఉండిపోయ్యాయి. మంగళవారం ఉదయం ఉపాధిహామీ పనికి వెళ్లిన కూలీలు గేదెలను గుర్తించి గ్రామస్థులకు సమాచారం ఇవ్వడంతో పలువురు రైతులు సుమారు 2 గంటల పాటు శ్రమించి 6 గేదెలను బయటకు తీశారు. గేదెలు సురక్షితంగా బయట పడటంతో రైతు ఆనందం వ్యక్తం చేశాడు.



బావిలో పడిపోయిన గేదెలు

నకిలీ పిస్టల్‌తో బెదిరించిన దంపతుల అరెస్టు

ఖమ్మంక్రైం, మే7: నకిలీ పిస్టల్‌తో బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన దంపతులను అరెస్టు చేసినట్లు ఖానాపురంహవేలి సీఐ భానుప్రకాష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కవిరాజ్‌నగర్‌లో నివాసం ఉంటున్న ఓ వ్యాపారి ఇంట్లోకి ఈనెల 1న ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి నక్సలైట్లమని అర్జెంట్‌గా రూ.లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇవ్వకపోతే చంపుతామని నకిలీ పిస్టల్‌తో బెదిరించారు. దీంతో చివరకు రూ.5వేలు నగదు తీసుకుని వారు వెళ్లిపోయారు. ఈఘటనపై బాధితులు అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో నగరంలోని శ్రీశ్రీసర్కిల్‌లో కొణిజర్ల మండలం పల్లిపాడుకు చెందిన రాయల వెంకటేశ్వర్లు ఆయన భార్య శ్రీలతలు అనుమానాస్పదంగా కనిపించడంతో, వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టామని తెలిపారు. సులువుగా డబ్బులు సంపాదించాలని బొమ్మ పిస్టల్‌తో బెదిరించినట్టు ఒప్పుకున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా గతంలో వీరు 12 కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు తెలిపారు. వెంటనే వారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.3వేల నగదు, బొమ్మ పిస్టల్ స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్టు సీఐ తెలిపారు. ఇలాంటి దందాలు, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడితే వెంటనే ఫిర్యాదు చేయాలని ప్రకటనలో సూచించారు.

ఓచర్ రాస్తానంటూ నగదు స్వాహా

» రూ.45వేలు మాయం చేసిన వ్యక్తి

» పాత సెంటర్ ఎస్‌బీఐ (ఏసీబీ) బ్యాంక్‌లో ఘటన



బాధితురాలి నుంచి వివరాలు సేకరిస్తున్న పోలీసులు

సత్తుపల్లిరూరల్, మే7: డ్వాక్రా ఖాతాలో డబ్బులు వేసేందుకు ఓ మహిళ బ్యాంక్ వద్దకు రాగా నేను వేస్తానంటూ, డబ్బులు తీసుకుని ఓచర్ రాసిన అనంతరం డబ్బులు జమచేయకుండా ఉడాయించిన సంఘటన సత్తుపల్లి పట్టణంలో మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని సిద్ధారానికి చెందిన రేగుల వెంకమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. తమ డ్వాక్రా గ్రూప్‌నకు చెందిన నగదును జమ చేసేందుకు ఎస్‌బీఐ (ఏసీబీ) సత్తుపల్లి బ్రాంచ్‌కు రాగా, ఓ వ్యక్తి వచ్చి డబ్బులు లోపల జమ చేస్తున్నారని చెప్పి, డబ్బులు తీసుకుని ఓచర్లు తెచ్చేందుకు లోపలికి వెళ్లి వచ్చాడు. డబ్బులు ఎంత వేయాలని ఆమెను అడగగా రూ.45,300 వేయాలని అతడికి తెలిపింది. అనంతరం మరోసారి లోపలికి వెళ్లి బయటకు వచ్చి బ్యాంకుకు సంబంధం లేని ఓచర్లు, పాస్‌బుక్ చేతిలో పెట్టి వెళ్లాడు. దీంతో అనుమానం వచ్చిన బాధితురాలు బ్యాంక్ ఉద్యోగులను సంప్రదించింది. ఖాతాలో డబ్బులు జమ కాలేదని వారు తెలపగా, తాను మోసపోయానని భావించిన సదరు మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు వివరాలు సేకరించి సీసీ పుటేజీలను పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సైన్స్ సెక్షన్లు మంజూరు

» కళాశాలకు అవసరమైన సదుపాయాలను, పరికరాలను ఏర్పాటు చేయాలని వినతి

మధిర, మే 7: మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రభుత్వం ఎట్టకేలకు సైన్స్ సెక్షన్లు మంజూరు చేసింది. మూడున్నర దశాబ్దాల క్రితం 1983లో అప్పటి ఎన్టీఆర్ ప్రభుత్వం ఆర్ట్స్ గ్రూపులతో మధిరలో డిగ్రీ కళాశాల మంజూరు చేసింది. ఆతర్వాత సైన్స్ సెక్షన్ల కోసం ఎన్నో ఏళ్లుగా కోరుతున్నా మంజూరు కాలేదు. 2009లో అప్పటి ఉమ్మడి ప్రభుత్వం సైన్స్ గ్రూపులను మంజూరు చేసి ఒక ఏడాది నడిపింది. కాని అధ్యాపకులను నియమించకపోవడంతో చేరిన విద్యార్థులంతా బోధించేవారులేక వెళ్లిపోయారు. అది ఆరంభసూరత్వంగా మిగిలిపోయింది. మళ్లీ ప్రస్తుత సంవత్సరం ప్రభుత్వం బీఎస్సీ లైఫ్ సైన్సెస్, బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్ గ్రూపులను మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ గ్రూపులు జనరల్, కంప్యూటర్ కోర్సులు పూర్తిగా అందుబాటులోకి వచ్చాయి. రెండు రాష్ట్రాలకు సరిహద్దు కావడంతో విద్యార్థులు ఎక్కువగా సైన్స్ గ్రూపుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సివచ్చింది. కొందరు ఆర్థిక స్తోమత లేక, ప్రైవేట్ కళాశాలలకు వెళ్లలేక ఆర్ట్స్ గ్రూపులతోనే సరిపెట్టుకున్నారు. కళాశాలకు కొత్త కోర్సులు మంజూరు కావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, పలువురు హర్షం వ్యక్తం చేశారు.



ఇంతకాలానికి సైన్స్ కోర్సులు మంజూరు చేసిన ప్రభుత్వం అవసరమైన అధ్యాపకులను, బోధనా పరికరాలను, సదుపాయాలను వెంటనే సమకూర్చాలని కోరుతున్నారు. లేకుంటే గతంలోలాగే సైన్స్ గ్రూపుల్లో చేరిన విద్యార్థులు మళ్లీ నష్టపోవాల్సివస్తుందని తెలుపుతున్నారు

దరఖాస్తుల ఆహ్వానం


2024-25 విద్యాసంవత్సరానికి కాని దోస్త్ ద్వారా దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ ఎఎల్ఎన్ శాస్త్రి తెలిపారు. ఈసంవత్సరం ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులంతా బీఏ, బీకాం, బీఎస్సీ గ్రూపుల్లో చేరేందుకు మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మొదటి ప్రాధాన్యత పెట్టుకోవాలని కోరారు. అడ్మిషన్ల కోసం ఇతర సమాచారం కోసం దోస్త్ కోఆర్డినేటర్ అరుణ సెల్ 94417 86508 నెంబర్ నందు సంప్రదించాల్సిందిగా సూచించారు.

వంద కేజీల ఎండు గంజాయి పట్టివేత

భద్రాచలం, మే 7: భద్రాచలంలో మంగళవారం ఒడిశా రాష్ట్రం మల్కనగిరి నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న వంద కేజీల ఎండు గంజాయిని భద్రాచలం ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేయడంతో పాటు వాహనాన్ని, రెండు మొబైల్‌ఫోను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.2.50 లక్షలు ఉంటుందని ఎక్సైజ్ సీఐ రహీమున్నీసాబేగం తెలిపారు.



పట్టుబడిన గంజాయితో పాటు నిందితుడు



పిల్లలకు వ్యాక్సినేషన్‌పై డీఐవో విచారణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కల్లూరు, మే7: కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల కారణంగా ఇద్దరు చిన్నారులకు గడ్డకట్టి గాయమైంది. ఈ నేపథ్యంలో కల్లూరులో నిర్లక్ష్యంగా వైద్యసేవలు అన్నశీర్షికతో ఆంధ్రజ్యోతిలో ఇటీవల ప్రచురితమైన కథనానికి జిల్లా వైద్యాధికారులు స్పందించారు. మంగళవారం జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి(డీఐఓ) ప్రమీలరాణి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో చిన్నపిల్లకు ఏ విధంగా వ్యాక్సిన్ చేశారు. ఎలా చేశారు తదితర అంశాలపై ఆరా తీశారు. సమగ్ర నివేదికను జిల్లా వైద్యాశాఖ కార్యాలయానికి అందజేయాలని స్థానిక వైద్యాధికారులను ఆదేశించారని తెలిసింది. దీంతో పిల్లకు ఇచ్చిన వ్యాక్సినేషన్ పై సమగ్ర నివేదికను పంపేందుకు స్థానికంగా వైద్యాధికారులు సిద్ధమవుతన్నారని తెలిసింది. ఈ సమావేశంలో స్థానిక డాక్టర్ నవ్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బైబై బీఆర్ఎస్

- ఖమ్మం 46వ డివిజన్‌లో ఆ పార్టీ ఖాళీ
- 500 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక
- జిల్లావ్యాప్తంగా మరికొన్ని మండలాల్లో హస్తం గూటికి

ఖమ్మంవ్యవసాయం, మే7: ఖమ్మం నగరం 46 డివిజన్లో బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. ఖమ్మం నగర ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ డివిజన్ అధ్యక్షుడు రజి ఆధ్వర్యంలో కురుమ సంఘం, కుమ్మరి సంఘం, రజక సంఘం 500 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. గాంధీచౌక్ ప్రాంతంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, పీసీసీ మెంబర్ మొహమ్మద్ జావేద్, ఏబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రం బాలగంగాధర్ తిలక్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 42 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ రజ్జి, కురుమ సంఘం అధ్యక్షుడు దేవర వెంకన్న, మాలిగా గౌరీ శంకర్, చిందం సైదులు మరియు సంఘ పెద్దలు కాటం కొమరయ్య, జెట్ట కృష్ణయ్య, మరాతీ యాదయ్య, కాటం యాదయ్య, అచ్చిన వెంకన్న,మంగ యాదయ్య, మొటే నరసింహ, జెట్టా ఎల్లప్ప, మోటె పాపులు, కుమ్మర సంఘం అధ్యక్షుడు శనిగరం ఉపేందర్ కార్యదర్శి సనిగరం రాములు పాల్గొన్నారు.





46 డివిజన్లో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు, 5వ డివిజన్ నాయకులు..

5వ డివిజన్‌కు చెందిన 50 కుటుంబాలు..

ఖమ్మంసంక్షేమవిభాగం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజకవర్గంలో చేసే అభివృద్ధిపై తమకు నమ్మకం ఉందని అందుకే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఖమ్మం ఖానాపురం 5వ డివిజన్‌కు చెందిన 50 కుటుంబాలు ప్రకటించాయి. కార్పొరేటర్ పల్లెబోయిన భారతిచంద్రం కార్యాలయంలో మంగళవారం జిల్లా,నగర అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ఎండీ జావీద్, ఏలూరి శ్రీనివాసరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్పొరేటర్ పల్లెబోయిన భారతిచంద్రం, నాయకులు యల్లంపల్లి హన్మంతరావు, తమ్మినేని వెంకటేశ్వర్లు, భూక్య రమేశ్, బందువెంకటేశ్వర్లు, విజయ్, నాగేందర్‌సింగ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఖమ్మం రూరల్ మండల నాయకులు

ఖమ్మంరూరల్: మండల పరిధిలోని గోళ్లపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షాబాదు మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ తొండల రవి, మద్ది బ్రహ్మానంద రెడ్డి, బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండల నాయకుడు కొప్పుల ఆంజనేయులు, కొప్పుల సునీల్ తదితరులు మంగళవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మండల పరిధిలోని నాయుడుపేటలోని ఓ ఫంక్షన్ మల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతన్నట్లు ప్రకటించారు.

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉమాశంకర్

కారేపల్లి: మండల మాజీబీఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే లావుడ్యి రాములు నాయక్‌తో మంచి సంబంధాలు కలిగి ఉన్నారు.

ఎర్రుపాలెం మండలం నుంచి..

ఎర్రుపాలెం: కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సమక్షంలో సోమవారం పలువురు కాంగ్రెస్‌లో చేరారు. మండలంలోని ఎర్రుపాలెంలో 20 కుటుంబాలు, జమలాపురంలో 20కుటుంబాలు, మీనవోలులో 50కుటుబాలు, రేమిడిచర్లలో 10 కుటుంబాలు చేరాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బండారు నర్సింహావు, శీలం శ్రీనివాసరెడ్డి, టీపీసీసీ నాయకులు శీలం ప్రతాప్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, అనుమోలు కృష్ణారావు, బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రసాదరెడ్డి సమక్షంలో భారీగా చేరికలు

కూసుమంచి: మండలంలోని నాయకన్‌గూడెం, గోరీల పాడుతండ, హీరామాన్‌తండ, అజ్మీరాతండలలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాదరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాయకన్‌గూడెంలో వీరారెడ్డి, గోరీలపాడుతండాలో ఎంపీపీ బాణోతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గూటికి చేరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లింగారెడ్డి, దామోదర్, జహంగీర్, భీష్మాచారి, వీరన్న, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అనంతరం కూసుమంచిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జూకూరి గోపాలరావు, జొన్నలగడ్డ రవికుమార్, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, చెన్నమోహన్, బారి వీరబద్రం, మల్లికార్జున్, సుధాకర్‌రెడ్డి, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి

అధికారులతో కలెక్టర్ గౌతమ్

ఖమ్మంకలెక్టరేట్, మే7: జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపీడీవోలు, మునిసిపల్ కమీషనర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లతో తాగునీటి సరఫరాపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష లో స్థానికసంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, మిషన్ భగీరథ ఎస్ఈ సదాశివ కుమార్, జెడ్పీ సీఈవో వినోద్, డీఆర్డీవో సన్యాసయ్య, డీపీవో హరికిషన్, పబ్లిక్‌హెల్త్ ఈఈ రంజిత్, మునిసిపల్ ఈఈ కృష్ణలాల్, మిషన్ భగీరథ ఈఈలు పుష్పలత, వాణిశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెరువుల్లో పూడిక మట్టిని తోలుకోవాలి

చెరువుల్లోని పూడిక మట్టిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వీపీ గౌతమ్ కోరారు. జిల్లాలోని చిన్న,సన్నకారు రైతులు సంబంధిత ఎంపీడీవో, అదనపు ప్రోగ్రాం అధికారులను సంప్రదించి, ట్రాక్టర్ రవాణా ఖర్చును భరించి, ఉచితంగా పూడిక మట్టిని తమ పంట పొలాలకు తీసుకెళ్లవచ్చని ఆయన అన్నారు. చెరువు పూడికతీత ద్వారా వచ్చిన మట్టిని ఇప్పటి వరకు 3820 మంది రైతులు తమ పొలాలకు తరలించుకున్నట్లు తెలిపారు. పూడిక మట్టితో రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని,పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు. సాగుకు అయ్యే ఖర్చు కూడా తగ్గి, భూసారం పెరిగి అధిక దిగుబడి వస్తుందన్నారు.

అత్యధిక మెజార్టీకి కృషిచేయాలి

తల్లాడ, మే7: పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డికి అత్యధిక మెజార్టీ కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కృషిచేయాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి తల్లాడ మండలంలోని మిట్టపల్లి, రామానుజవరం, అంజనాపురం, రంగంబంజర తదితర గ్రామాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పొంగులేటి శ్రీలక్ష్మీతో కలిసి ఎన్నిక ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, ఎంపీటీసీలు దగ్గుల రఘుపతి రెడ్డి, కొమ్మినేని ప్రభాకర్‌రావు, మాజీ సర్పంచ్‌లు పోట్రు శరత్‌బాబు, మాగంటి కృష్ణయ్య, నాయకులు గణేశుల రవి, శీలం కృష్ణారెడ్డి, మువ్వా రోశయ్య పాల్గొన్నారు.

రఘురాంరెడ్డిని గెలిపించాలి

వైరా,మే7: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పిలుపునిచ్చారు. వైరా మండలంలోని ముసలిమడుగు, సిరిపురం, పుణ్యపురం గ్రామాల్లో రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బొర్రా రాజశేఖర్, బాణోతు విజయబాయి, కట్ల రంగారావు, శీలం వెంకటనర్సిరెడ్డి, మచ్చా నర్సింహారావు, బుజ్జీ, మట్టూరి ప్రస నాంబ, నాగేశ్వరరావు, దొడ్డా పుల్లయ్య, మల్లు రామకృష్ణ, పమ్మి అశోక్, గద్దే మల్లిఖార్జున్, జడ్పీటీసీ నంబూరి కనకదుర్గ పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో సుధాకర్‌రెడ్డి పూజలు

వైరా, మే7: వైరా అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలోని షిర్డీసాయిబాబా మందిరంలో ఈ మందిర నిర్మాణదాత బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, గీతారెడ్డి దంపతులు సోదరుడు మహేందర్‌రెడ్డితో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సాయిబాబా మందిర 15వవార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పూజాకార్యక్రమాలు జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ చైర్మన్ కొప్పురావూరి వెంకటకృష్ణ, కార్యదర్శి రంగా జనార్థన్, మాజీ చైర్మన్ పెనుగొండ రామారావు, ఉత్సవ కమిటీ చైర్మన్ నాగయ్య, మిట్టపల్లి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

నామా విజయానికి పని చేయండి

మాజీ ఎమ్మెల్యే సండ్ర



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, మే7: ఖమ్మం లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయానికి కార్యకర్తలు నాయకులు కష్టపడి పని చేయాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సూచించారు. మంగళవారం సత్తుపల్లిలో మునిసిపాలిటీ పరిధిలోని బూత్ స్థాయి పార్టీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, సత్తుపల్లిలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని కోరారు. సత్తుపల్లి పట్టణంలో బుధవారం జరిగే నామా నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు కొత్తూరు ఉమామహేశ్వరరావు, రఫీ, అంకంరాజు, అమరవరపు కృష్ణారావు, పాషా పాల్గొన్నారు.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

తిరుమలాయపాలెం, మే7: మండలంలోని రఘునాధపాలెంలో ఉపాధికూలీలకు మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు అందించారు. సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.నరేదర్‌రావు, గుండా శ్రీనివాసరెడ్డి, నాయకులు నల్లగట్టు శ్రీనివాస్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

రైతు బిడ్డను గెలిపించండి

మధిరటౌన్, మే7: రైతుబిడ్డ బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం ఎంపి అభ్యర్థి నామ నాగేశ్వరరావును గెలిపించాలంటూ మంగళవారం మధిరలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీచైర్మన్ వంకాయల పాటి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వై.వి. అప్పారావు, సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్, కౌన్సిలర్ బిక్కి అనిత కరపత్రాలు పంచుతు కారు గుర్తుపై ఓటు వేసి నామ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కనుమూరి వెంకటేశ్వరరావు, అరిగె శ్రీను పలువురు నాయకులు పాల్గొన్నారు.

రఘురాంరెడ్డిని గెలిపించాలి

ఖమ్మంరూరల్, మే7: ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి, మద్ది వీరారెడ్డి కోరారు. మండల పరిధిలోని గోళ్లపాడులో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

బీజేపీకే మద్దతు: ఎమ్మార్పీఎస్

సత్తుపల్లిరూరల్, మే7: భారతీయ జనతా పార్టీకే మాదిగల సంపూర్ణ మద్దతు ఉంటుందని, కాంగ్రెస్ ఓటమే ధ్యేయమని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఇసనేపల్లి అశోక్ మాదిగ తెలిపారు. మంగళవారం సత్తుపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగలను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మోసం చేశాయన్నారు. కార్యక్రమంలో నాయకులు దారెల్లి వెంకటేశ్వరరావు, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, గోళ్లమూడి శ్రీను, కలపాల ఏసు, పరిగడపు లక్ష్మణరావు, జైఅశోక్ పాల్గొన్నారు.

సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ ప్రచారం

కొణిజర్ల,మే7: రామసహాయం రఘురాంరెడ్డి విజయం కోరుతూ మంగళవారం సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలోని తనికెళ్ళ, తుమ్మలపల్లి, అన్నవరం, రామనర్సయ్యనగర్, మల్లుపల్లి, బోడియా తండా గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు కోసూరు శ్రీను, సీపీఐ జిల్లా నాయకులు దొండపాటి రమేష్, మండల కార్యదర్శి వేములకొండ రమేష్, సీపీఎం జిల్లా నాయకులు కొప్పుల కృష్ణయ్య, తాళ్ళపల్లి కృష్ణ, కుటుంబరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి

మధిరటౌన్, మే7: కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మంగళవారం మధిరలో ప్రచారం నిర్వహించారు. తొమ్మిదో వార్డులో ఆ పార్టీ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, నాగార్జున, సీతరాంరెడ్డి, కౌన్సిలర్ యర్రగుంట లక్ష్మీ, మొండితోక సుధాకర్, కౌన్సిలర్ కోనా ధనికుమార్ తదితరులు ప్రచారం నిర్వహించారు.

ఏన్కూరులో కాంగ్రెస్ ప్రచారం

ఏన్కూరు:రఘురాంరెడ్డి విజయం కోరుతూ మంగళవారం ఏన్కూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాయకులు మేడ ధర్మారావు, సీపీఐ నాయకులు అమరనేని వీరభద్రం, పాల్గొన్నారు.

బీజేపీపై తప్పుడు ప్రచారం

ఖమ్మంచర్చికాంపౌండ్,మే7: బీజేపీ గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రవిరాథోడ్ అన్నారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

'మార్పుకోసం ఓటేద్దాం'

ఖమ్మంచర్చికాంపౌండ్, మే7:ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం, సామాజిక న్యాయం సాదిద్దాం, మార్పుకోసం ఓటేద్దాం అనే కరపత్రాన్ని ప్రజాసంఘాల జేఏసీ వైస్‌చైర్మన్ డాక్టర్ సంగని మల్లేశ్వర్ ఆవిష్కరించారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కాగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

సత్తుపల్లికి పామాయిల్ బోర్డు తెప్పిస్తాం

సత్తుపల్లిరూరల్, మే7: ఉమ్మడి జిల్లాలో పామాయిల్ సాగు ఎక్కువగా ఉన్నందున సత్తుపల్లికి పామాయిల్ బోర్డు తెప్పించడం బీజేపీకే సాధ్యమని ఆపార్టీ కిసాన్ మోర్చారాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీదర్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సత్తుపల్లి మునిసిపాలిటీతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో బీజేపీ కార్యకర్తలతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయుడు రాఘవరావు, పాలకొల్లు శ్రీనివాస్, ఆచంట నాగస్వామి, రహ్మతుల్లా, సుబ్రహ్మణ్యం, కార్తీక్, జొన్నలగడ్డ నరేష్, చందు పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్ల పంపిణీ

వైరా,మే7: వైరాలోని ప్రముఖ వ్యాపారి నాళ్ల సాంబశివరావు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నీతోడు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పేదలైన వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు మంగళవారం భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. బ్రాహ్మణపల్లిలో 50మంది పేదల ఇళ్లకు వెళ్లి భోజన ప్యాకెట్లు అందజేశారు.నీతోడు వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు నందిగామ మనోహర్, దాత నాళ్ల సాంబశివరావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కందాళ

ఖమ్మంరూరల్,మే7: బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముత్తగూడెం, ఆరెంపుల, ఆరెకోడు, కాచిరాజుగూడెం, ఏదులాపురం, తదితర గ్రామాల్లో కందాళ ఉపేందర్ రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఖమ్మం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు కావల్సిన అన్ని పథకాలను అందించి ఆదుకుందని గుర్తు చేశారు. రైతులకు, పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అన్నిరకాల ఉపయోగాలు జరగాలంటే అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం అవుతుందన్నారు. ప్రతీ ఒక్కరు ఈనెల 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటు వేసి నామా నాగేశ్వరరావు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, మండలాధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల ఘటనపై వైద్య సిబ్బంది నిరసన

ఖమ్మంకలెక్టరేట్,మే7: కోరుట్ల ఆస్పత్రిలో డాక్టర్లు, వైద్య సిబ్బందిపై జరిగిన దాడికి నిరసనగా జిల్లా జనరల్ ఆస్పత్రిలో మంగళవారం నిరసన చేశారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వైద్యఅధికారుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ బి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఇటీవలె కాలంలో ఆస్పత్రుల్లో వైద్యులపై దాడులు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. జరగరాని సంఘటనలకు వైద్యులను బాధ్యులను చేయడం సరైంది కాదన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో డాక్టర్ సదానందం, డాక్టర్ బాబూరత్నాకర్, డాక్టర్ సరిత, తులసి, రమేష్, డాక్టర్ రాంప్రసాద్, అశోక్, విజయ్, నర్సింగ్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఆఖరి క్షణంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యం అందించడం కష్టతరమేనని, రోగుల బంధువులు అర్థం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు నల్లమల కిరణ్, స్రవంతి, వినీష్ కృష్ణ, శివకృష్ణ, నారాయణ, నర్సింగ్ సూపరిం టెండెంట్ విజయలక్ష్మీ, దుర్గాలక్ష్మీ, ఫార్మాసిస్ట్ సతీష్, ఆంజనేయులు, అశోక్, శ్రీనివాస్, రమేష్‌నాయక్, రాహుల్, నాగయ్య, అప్పిరెడ్డి,నారాయణ,పాషా,ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల్లో రాజకీయ చైతన్యం నింపిన అల్లూరి

- రాంక్యా తండాలో వర్ధంతి



రాంక్యాతండాలో నివాళులు అర్పిస్తున్న పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు

రఘునాథపాలెం,మే7: స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన అల్లూరి సీతారామరాజును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌సింగ్ పిలుపు నిచ్చారు. మంగళవారం రాంక్యా తండాలో అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి సభను నిర్వహించారు. గ్రామంలోని అల్లూరి విగ్రహం వద్ద పూలదండలు వేసి నివాళులర్పించారు. సీతారామరాజు చరిత్రను గ్రామస్థులకు వివరించారు. నాయకులు ఇస్లావత్ రమేశ్, బాహుసింగ్, చంటి, బజాను, శ్రీను, భాష, కేలోత్ పాపా, కేలోత్ వెంకన్న పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి



పరీక్షలు నిర్వహిస్తున్న వరంగల్ ఆసుపత్రి సిబ్బంది

సత్తుపల్లిరూరల్, మే7: విశ్రాంత ఉద్యోగులు సీజనల్ వ్యాధులతో పాటు వారివారి కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై కూడా శ్రద్ధ తీసుకోవాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు వీ.చెంచురెడ్డి అన్నారు. మంగళవారం సత్తుపల్లి సంఘ భవనంలో విశ్రాంత ఉద్యోగులకు నిర్వహించిన కంటి వైద్యశిబిరంలో 15మందికి వైద్య పరీక్షలు చేయగా వారిలో 8మందికి శస్త్రచికిత్సలకు ఎంపికచేశారు. వరంగల్‌కు చెందిన శరత్ మ్యాక్స్ విజన్ కంటి ఆసుపత్రి నిర్వహకులకు పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సత్తుపల్లి యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్, సంఘ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, ఏఎస్.ప్రకాశరావు, జీ.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈపీఎస్ ఏప్రిల్ పెన్షన్ విడుదల చేయాలి

ఖమ్మంసంక్షేమవిభాగం, మే7: ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలో ఏప్రిల్ నెల ఈపీఎస్ పెన్షన్ నేటివరకు విడుదల చేయలేదని వెంటనే విడుదల చేయాలని ఆల్ పెన్షనర్స్ రిటైర్స్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్ గోపీచంద్, కళ్యాణం వెంకటేశ్వరరావు కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.

క్రికెట్ విజేత చీమలపాడు జట్టు

ఏన్కూరు, మే7: మండలంలోని తిమ్మరావుపేటలో ఐదురోజులుగా జరుగుతున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు మంగళవారం సాయంత్రంం ముగిశాయి. ప్రథమ బహుమతి చీమలపాడు, రెండోబహుమతి ఎర్రబోడుతండా గెలచాయి. విజేతలకు బహుమతులను అందించారు. ఈకార్యక్రమంలో బానోతు వీరు నాయక్, భైక్యా జగ్యా, భూక్యా రవి, డీఆర్‌కేబీ వినోద్ కుమార్, హరిదాస్, భూక్యా నరసింహారావు, బాదావత్ నర్సింహారావు, భూక్యా చంటి, బానోతు నరసింహారావు, మాలోతు చిరంజీవి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలించిన పరిశీలకుడు

కల్లూరు, మే7: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం కేంద్ర ఎన్నికల పరిశీలికుడు సంజయ్‌కొల్డే సందర్శించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మండల పరిధిలో గల చిన్నకోరుకొండి, చెన్నూరు గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించటమే కాకుండ, మౌలిక సదుపాయాల కల్పన తీరుపై కూడ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మండల ఎన్నికల అధికారులకు పలు సూచనలు చేశారు. కేంద్రాల్లో వసతుల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల అధికారి, ఎంపిడివో చంద్రశేఖర్, ఆర్ఐ స్టాలిన్ కార్యదర్శి రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కామేపల్లి, మే7: మండల పరిధిలోని తాళ్లగూడెం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు రచ్చా అప్పారావు తల్లి నాగమ్మ(85) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సహయ సంఘం ఆధ్వర్యంలో ఆకుటుంబానికి రూ.10వేలు అందజేశారు. ఆమె మృతదేహన్ని సందర్శించి నివాళ్లుఅర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బందెల నాగేశ్వరరావు, మహబూబ్‌రెడ్డి, దారా సుందర్‌రావు, గుగ్గిళ్ల రమేష్, అమృతరావు, రాధాక్రిష్ణ, రాము, అప్పారావు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు: సీపీ

తిరుమలాయపాలెం,మే7: శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని సీపీ సునిల్‌దత్ అన్నారు. మంగళవారం తిరుమలాయపాలెం పోలీసు స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. సీపీ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై స్పందించాలన్నారు.

పదో తరగతి విద్యార్థికి రూ.10వేలు ఆర్థికసాయం

ఖమ్మంసంక్షేమవిభాగం, మే7: బోనకల్ మండలం ముష్టికుంట్లకు చెందిన పదో తరగతి విద్యార్థిని మాడుగుల తేజశ్రీ 10 జీపీఎస్ మార్కులు సాధించారు. తేజశ్రీ పేద కుటుంబానికి చెందటంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వైన్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుర్రాల శ్రీనివాసరెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. మంగళవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి సమక్షంలో అందజేశారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

సత్తుపల్లిరూరల్, మే7: వైద్యారోగ్య సిబ్బందికి చట్టాలు, హక్కులపై అవగాహన కలిగి ఉండాలని హ్యూమన్‌రైట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షుడు బొడ్డపాటి దాసు కోరారు. మంగళవారం మండలంలోని గంగారం పీహెచ్‌సీ వద్ద ఆయా చట్టాలు, హక్కులపై ఆయన అవగాహన కల్పించారు.